


సుమా'' అన్నది ఇంటిగలావిడ వరలక్ష్మమ్మగారు. సత్యభామా వామాక్షి అవిడ మాటల్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

అప్పటికి మగవాళ్ళు బయటకి వెళ్ళిపోయారు. భానుమతీ, ఆవిడతో వచ్చినతనూ గదికి తాళం వేసుకు వెళ్లిపోయారు. శివరామయ్యగారికి ఆ రోజు అన్ని ఆధరువుల్లోను ఉప్పు కొంచెం ఎక్కువగా పడ్డట్టు అనిపించింది. అయినా భార్యని ఏనాడూ అననివారవడం చేత భోజనం ముగించి (పై వేట్లు చెప్పడానికి వెళ్లారు.

''అసలు ఈ వుద్యోగాలుచేసేఆడవాళ్లకి వాళ్ల వెంట ఓ మగాడిని తిప్పుకోవడం ఫాషను పిన్నిగారూ. అందుకే ఇళ్లల్లో కూర్చునే ఆడపిల్లల కిచ్చినంత గౌరవం వీళ్ల కివ్వరు'' అంది సత్యభామ.

''పెళ్ళిళ్లు చేసుకుంటే సంసారమూ పిల్లల బెడదాయె. ఇలా చాటుమాటుగా తిరుగుతూ కోరికలు చల్లార్చుకుంటారులా ఉంది'' అంది కామాక్షి చంటాడిని చంకనేసుకుంటూ.

ఆ తరవాత సంభాషణ అంతా ఈ తీరుగానే నడిచింది. భూమ్మీద ఉన్న అవినీతి నంతా భానుమతికీ, ఆవిడతో వచ్చినతనికీ అంటగట్టి కొంత సంతృప్తి పడ్డారు.

వరసగా మూడు రోజులూ (పొద్దున్నా సాయంత్రం భానుమతి ఉండే వేళల్లో వస్తూనే ఉన్నాడు అతగాడు. ఉన్నంతసేపూ గది నవ్వులూ కేకలతో నిండిపోతూ ఉండేది.

అతని రాకపోకల్ని (శద్ధగా గమనిస్తూ ఉన్నారు ఆ ఇంట్లో అందరూ. వాళ్ల మాటల్ని వినడానికి ఆడవాళ్లు (పయత్నించారు గాని వాళ్లు ఇంగ్లీషులో మాట్లాడుకుంటుండటంవల్ల వాళ్ల (పయత్నాలు ఫలించలేదు. సత్యభామ తను ఏనాడో చదివిన ఎస్సెల్సీ పరిజ్ఞానంతో వీటిని అర్థం చేసుకోవడానికి నానా తంటాలూ పడేది.

''ఏం మాట్లాడుకుంటున్నారే విటి అమ్మాయి''. అని అడిగేది వరలక్ష్మమ్మగారు. ఆ సమయంలో ఆవిడకి వాళ్లు తనకర్థంకాని భాషలో మాట్లాడుకుంటున్నందుకు విపరీతమైన కోపం వచ్చేది.

కామాక్షి తను చదువుకోనందుకు విచారించేది.

''సినిమాలలో నవలల్లో ఉండే (పేమనిగురించి చెప్పుకుంటున్నారల్లే ఉంది పిన్నిగారూ'' అనేది సత్యభామ. అం. నిజమో కాదో తనకే తెలియని పరిస్థితిలో. వెంటనే పిన్నిగారు ఓ చెయ్యి నడుంమీాదేసు

''మీరు గట్టిగా వార్నింగివ్వకపోతే లాభంలేదు. ఉండదలుచుకుంటే బుద్ధిగా మసలుకొమ్మనండి అంతేగాని ఇలా (పవర్తిస్తుంటే మనం ఉండలేం.''

రెండ్రోజులుగా కృష్ణమూర్తి తనని తరచు విసుక్కుంటుండడం జ్ఞాపకంవచ్చింది సత్యభామకి.

వాళ్లిద్దరినీ చిరునవ్వుతో చూసింది వరలక్ష్మమ్మగారు.

''నేనూ అదే నిర్ణయించుకున్నాను. ఇది మర్యాదస్తుల కొంపమ్మా! నీ రాసకేళీలు మరో యింట్లో సాగించుకుంటే ఉభయ(తా మంచిది అని చెప్పి చక్కారామా.'' అంటూనే హుటాహుటిని భానుమతి గదివైపు నడిచింది.

ఆవిడ్ని చూస్తూనే ఆహ్వానించింది భానుమతి ''రండి'' అంటూ.

''నేను కూర్చోవటానికి రాలేదమ్మా! ఇక్కడ మర్యాదగా సంసారాలు చేస్తున్నవాళ్లం. నీవరస నాకేం నచ్చలేదు. ఏదో ఒంటరిగా వున్నావుకదా పాపం అని యిక్కడ వుండనిచ్చాను. అదేం నిలువు కునేట్టు లేవు.'' వరలక్ష్మమ్మగారి వా(క్ప్రవాహానికి అంతంలేదు.

భానుమతి స్థాణువులా అలానే చూస్తూ నిలబడింది. చివరకి ''మీరనేదేమిటి'' అని మాత్రం అనగలిగింది. ఆ యువకుడి ముఖంలో మార్పులేదు. పైగా చిరునవ్వుతో చూస్తూండటం చూసి వరలక్ష్మమ్మగారికి మండింది.

''ఏమయ్యా. సిగ్గైనా తెలియదూ ఇలా పరాయి ఆడదానితో తిరుగుతావా. నువ్వెవరివో నాకు తెలియదు కాని ఇలా ఆడపిల్లం వెంటబడి తిరగడం మంచిదికాదు బాబూ. అది గౌరవమైన పని కాదు. ఏదో వయసు పొంగులో ఇలాగే అనిపిస్తుందనుకో. నా మాటవిని మీ అమ్మా నాన్న చూసిన పిల్లని పెళ్లి చేసుకో నాయనా. చూడబోతే బుద్ధిమంతుడిలా ఉన్నావు'' అంటూ ఉపదేశం చేసింది.

ఆవిడ అన్న మాటలు అతనికి ఒక్కటీ అర్థం అయినట్టు లేదు. ఆవిడవైపు ఆశ్చర్యంగా చూసి భానుమతిని హిందీలో ఏదో (పశ్నించాడు.

భానుమతి ఏదో లోకంలోనుండి బయట పడ్డట్టు అతనివైపు చూసి హిందీలోనే ఏదో జవాబు చెప్పింది. వరలక్ష్మమ్మగారు వాళ్లిద్దరివైపూ అయోమయంగా చూసింది.

''మీరంత భయపడనవసరంలేదు పిన్నిగారూ'' అంది భానుమతి

''ఏవిటి'' కొంచమైనా జంకని భానుమతిని ఆవిడ విసు పోతూ చూసింది.

పొద్దు కరకరా పైకి పొడుచుకొస్తున్న సమయంలో —

బావి గట్టుమీద కాకులు అరుస్తున్నాయి. తులసికోట చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణంచేసి సూర్య నమస్కారం చేయడానికి కళ్లు తెరిచిన వరలక్ష్మమ్మగారికి భానుడైతే కన్పించలేదుకాని భానుమతి మాత్రం కనిపించింది వెంటనే ఆవిడ ఏదో మహా ఉపద్రవం జరిగినట్టు ఫీలయిపోయింది దానికి కారణం భానుమతి కాదు భానుమతి పక్కన నడుస్తున్న భారీ విగ్రహం అనిపించే మగ వ్యక్తీ కాదు వాళ్లిద్దరిమధ్యా వున్న ఉల్లాసపూరితమైన వాతావరణం అలా కలసిరావడం ఆవిడకి అబ్బురం అన్పించింది

భానుమతి అతనితో ఏదో నవ్వుతూ చెబుతూ తన గదిలోకి దారి తీసేంత వరకూ అటే చూస్తున్న వరలక్ష్మమ్మగారు సూర్యనమస్కారాల మాట మర్చిపోయింది

పాతకాలపు మండువా వున్న ఆ యింట్లో మూడు వాటాలు వరసగా వున్నాయి ఓ వాటాలో కృష్ణమూర్తి అష్టభార్యలతో కాకుండా ఏకపత్నీ వ్రతుడిగానే వుంటూ హైస్కూల్లో పనిచేస్తున్నాడు స్కూల్ టైములో తప్ప మిగిలినరోజంతా భార్య కొంగు పట్టుకోనే యింట్లో తిరుగుతూంటాడు అందుకని ఆ ఇల్లాలికి వరలక్ష్మమ్మగారు సత్యభామాదేవని పేరెట్టేంది

వరలక్ష్మమ్మగారికి పుట్టింటి తరఫున ఆ యిల్లు కలిసింది రిటైరయి అయిదేళ్లవుతున్నా శివరామయ్యగారు ముప్ఫయ్యేళ్ల కాపరంలో ఏనాడూ ఆవిడ మాటకి ఎదురుచెప్పి ఎరగరు ఉన్న ఒక్క కూతురుకి పెళ్లిచేసి పంపారు ఇల్లరికం తెచ్చుకోవాలని వరలక్ష్మమ్మగారికి వున్నా కూతురే ఒప్పుకోక పోవడంతో ఆవిడ కోరిక తీరలేదు

మూడో వాటాలో వుండే వామాక్షిని ఆమె సంతానాన్ని మొదట చూసినప్పుడు హడిలి జోహారు లర్పించిన శివరామయ్యగారు కారణకర్త అయిన ఆ గుమాస్తా జీవిని కుచేలరావని పిలుస్తుంటారు

శివరామయ్యగారి దంపతులు వుంటున్న వాటాకి ఆనుకుని పెరటివైపు బావి గట్టు పక్కగా వున్న గదిలో భానుమతి వుంటోంది భానుమతి ఆ ఊళ్ళోనే ఓ ఆఫీసులో టైపిస్టుగా పని చేస్తోంది

వరలక్ష్మమ్మగారు మరో అరగంట వరకూ తేరుకోలేకపోయింది ఆ తరవాత "అప్ప! కలికాలం వచ్చిపడింది" స్వగతం చెప్పుకుని బుగ్గలు నొక్కుకుంటూ పక్కకి తిరిగేసరికి దాదాపు ఆవిడ స్థితిలోనే వున్న తక్కిన జనం కనిపించారు

మొగుడికి త్వరగా అన్నం వండిపెట్టాలని హడావిడిగా కూరలో పోపు పెడుతూన్న సత్యభామ కూడా వాళ్లవైపే చూస్తూ "ఉద్యోగాలుచేసే ఆడవాళ్లింతే కాబోలు" అనుకుంది పోపు మాడిన వాసన మరో అరగంటకి ఆవిడ నాసికాపుటాలకి చేరగలిగింది

షేవింగు చేసుకుంటున్న కృష్ణమూర్తి ఆ నూతన వ్యక్తి అదృష్టాన్ని తలుచుకొని నిట్టూర్పులు విడిచే ప్రయత్నంలో బ్లేడు తన చెంపను ముద్దెట్టుకుందన్న స్పర్శజ్ఞానమే లేకుండాపోయింది

పిల్లాడికి పాలిస్తూ ఆడపిల్లకి జడవేస్తున్న వామాక్షి ఓ క్షణం భానుమతివైపు చూసి "పెళ్లీ పిల్లలూ లేనివాళ్లు ఇంతేకాబోలు ఏ ఝంఝాటమూ లేకుండా హాయిగా తిరుగుతుంటారు" అనుకునేంతలో అయిదో పిల్లా ఆరో పిల్లాడూ ఎందుకో దెబ్బలాడుకుంటూ తీర్పుకోసం తల్లి దగ్గర కొచ్చారు అసలే మూడ్‌లో లేని వామాక్షి వాళ్లని నాలుగిచ్చుకోవడంతో మరుక్షణంలో ఇల్లెగిరి పోయింది

పాతకాలపు సైకిలు బాగుచేసుకుంటున్న కుచేలరావు భానుమతివైపు దృష్టి మించి చూసి ఆ ఆగంతకుడు అడగకపోయినా "తిరిగితే తిరిగావు కానీ పెళ్లి మాత్రం చేసుకోకు నాయనా! అంతకంటే సముద్రంలో ఈదడం సుఖం అనుకో" అని ఉచిత సలహా చెబుదామనుకుని ఇంట్లో వెచ్చాల ఖర్చు జ్ఞాపకం రాగానే ఎవర్ని అప్పు అడగాలా అన్న ఆలోచనలో ఆ విషయం మర్చిపోయాడు.

"చూశారూ రోజు లెట్లా మండిపోతున్నాయో మునుపు మా కాలంలో మగాళ్ళవైపే చూడడం తప్పుగా ఉండేది వాళ్ళు అంత దూరంలో ఉండగానే హడలి చచ్చేవాళ్ళం ఇప్పటి వాళ్ళకి ఆ తీరువేది బరితెగించి పోతున్నారు మరీను ఈ భానుమతికి అసలు గదివ్వడమే పొరపాటు అయింది

అంతకంటే ఏముంటుందిలే. ఏదో కుర్రతనంలో యిలాంటి వేషాలు వేస్తారు. పెద్దవాళ్లకి తెలీకుండా యిలా ప్రేమ పెళ్లిళ్లు చేసుకొని తరువాత విడిపోతున్నవాళ్లని ఎంతమందిని చూడటం లేదు మనం" అంటూ ధారావాహికంగా యిచ్చే స్పీచ్‌ను ఇద్దరూ శ్రవణానందంగా విన్నారు.

"ఇలా ఎంతకాలం మనం భరించేది పిన్నిగారూ! పక్కన కాపరాలు చేసుకుంటున్న వాళ్లమాయె" వాపోయింది వామాక్షి, క్రితంరోజు మొగుడు అకారణంగా కొట్టిన దెబ్బలు తలచుకుని.

సత్యభామ దానిని బలపరిచింది.

"మేం చిన్నప్పట్నుంచీ కొత్తూరాదినే ఉన్నాం నాకిక్కడ ఆంధ్రలో ఉద్యోగం రావడంతో ఇక్కడకు వచ్చేశానుగానీ మా విశ్వానికయినా ఇంకా కొత్త ఉద్యోగం. ఇల్లు దొరకక తన స్నేహితుడి ఇంట్లో ఉంటున్నాడు. ఇల్లు దొరికాక వెళ్లిపోతాంలెండి"

వరలక్ష్మమ్మగారు పిచ్చిచూపులు చూసింది.

"ఇంతకీ ఈ అబ్బాయి ... . " ఆవిడతో మాట్లాడటం ఇష్టంలేనట్టు వెనక్కి తిరిగింది భానుమతి. "మా అన్నయ్య". బావి గట్టుమీద కాకులు అరవడం మర్చిపోయి నిశ్శబ్దంగా ఉన్నాయి.



'ప్రేమ మందిరం'లో భారతి